నియోజకవర్గంలో ఒక్క పనైనా జరిగిందా?

- పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వెంటనే పనులు ప్రారంభించాలి
- ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్లు మంజూరు చేసిన కేసీఆర్ సర్కార్
- వరంగల్ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్

నర్సంపేట, ఏప్రిల్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పనైనా జరిగిందా? అని వరంగల్ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ దుగ్గొండి మండల ముఖ్య నాయకులతో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి, పార్లమెంటు ఎన్నికలు వచ్చాయన్నారు. కానీ, నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని జరుగలేదని విమర్శించారు. గతంలో మంజూరై చేపట్టిన పనులు కూడా ముందుకు సాగడం లేదని విమర్శించారు. అసలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే దొంతికి పట్టింపు ఉందా? అని ప్రశ్నించారు. ఈ పనులన్నీ స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు. బ్రిడ్జిలు మినహాయించి 80 బీటీరోడ్ల పనులు మంజూరు చేశామన్నారు. ఈ పనులు పూర్తయితే 160 గ్రామాలను అనుసంధానం ఏర్పడుతుందన్నారు. మొత్తం 165 కిలోమీటర్ల నిడివి గల బీటీరోడ్లు ప్రారంభ దశలో ఉన్నాయన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో జీవో నంబర్ 447 అనుసరించి సీఆర్ఆర్, గ్రాంటు ద్వారా రూ. 23 కోట్లతో 18 రోడ్లు, జీవో నంబర్ 396లో రూ.40.13 కోట్లతో 13 రోడ్లు, మూడు బ్రిడ్జిలు, జీవో 260లో రూ.36.56 కోట్లతో 25 బీటీ రోడ్లు, జీవో నంబర్ 242తో రూ. 37.42 కోట్లతో 24 బీటీ రోడ్లు మంజూరైనట్లు వివరించారు. గత కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, శంకేశి కమలాకర్, రంగారావు, రాజు, శోభన్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఖానాపురం : కేసీఆర్ సర్కారు మంజూరు చేసిన బీటీరోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వేపచెట్టుతండా, మర్నాగిబోడు తండా, కొడ్డిమాట్‌తండా, బోటిమీదితండా, బుధరావుపేటలో నిలిచిపోయిన రోడ్ల నిర్మాణ పనులను వారు పరిశీలించి రోడ్లపై పూలు చల్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ సర్కార్ నియోజకవర్గంలో తండాలు, మారుమూల గ్రామాలకు బీటీరోడ్లు మంజూరు చేసిందని తెలిపారు. వేపచెట్టుతండాలో బీటీరోడ్డుకు రూ. 1.50 కోట్లు మంగళవారిపేట-కొడ్డిమాట్‌తండా బీటీరోడ్డుకు రూ. 2.25 కోట్లు, మంగళవారిపేట-మర్నాగిబోడు తండా రోడ్డుకు రూ. 1.10 కోట్లు, మంగళవారిపేట-బోటిమీదితండా రోడ్డుకు రూ.96 లక్షలు, అక్కడి నుంచి నాజీతండా వరకు రూ. 45 లక్షలు, బుధరావుపేటలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ. 1.60 కోట్లు, బుధరావుపేట నుంచి టేకులతండా వరకు రూ.90 లక్షలు మొత్తంగా రూ. 8.76 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే టెండర్ ప్రక్రియ పూర్తయిందని, కొన్నిచోట్ల మెటల్ పనులు కూడా ప్రారంభమైనట్లు వివరించారు. ఇన్నేళ్లు బీటీరోడ్లు ఎరుగని తండాలకు మంజూరు చేయిస్తే పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే దొంతి స్పందించి రోడ్ల పనులను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సదర్‌లాల్, మాజీ సర్పంచ్‌లు భూక్యా పద్మావతి, వెంకన్న, గుగులోత్ సుమన్, రమేశ్‌నాయక్, పద్మ, అశోక్, కాస ప్రవీణ్‌కుమార్, మౌలానా, బాలు, వెంకన్న, యాకూబ్‌పాషా, రాంనర్సింహారెడ్డి, ఎల్లయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

తక్షణమే బీటీరోడ్లు నిర్మించాలి

నల్లబెల్లి: కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన బీటీరోడ్ల పనులను తక్షణమే నిర్మించాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పూలతో నిరసన తెలిపారు. మండలంలో మొత్తం రూ. 20.90 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి కేసీఆర్ సర్కార్ టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా రోడ్ల పనులు చేపట్టకపోవడం సరికాదన్నారు.

నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ జడ్పీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్

ఖానాపురం: నిలిచిపోయిన బోటిమీదితండా బీటీరోడ్డుపై పూలు చల్లి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి: రంగాపూర్-ముచ్చింపుల గ్రావెల్ రోడ్డుపై పూలతో నిరసన తెలుపుతున్న ప్రజలు

గడువులోగా బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్, ఏప్రిల్ 12 : నిర్దేశిత గడువులోగా డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. శుక్రవారం ఆమె మడికొండలోని డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూన్ చివరి నాటికి బయోమైనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 3 లక్షల టన్నుల చెత్తను బయో మైనింగ్ చేయాల్సి ఉండగా, లక్షా 87 వేల టన్నుల చెత్త మాత్రమే ఇప్పటి వరకు బయోమైనింగ్ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు 2లక్షల టన్నుల చెత్తను బయోమైనింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రాసెసింగ్ నివేదికను అందజేయాలని ఆదేశించారు. తరలించే సమయంలో చెత్త రోడ్లపై పడకుండా వాహనాలపైన కవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ప్రశాంత్‌నగర్‌లోని 15ఎంఎల్‌డీ ఎస్‌టీపీని సందర్శించారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రోజూ 5 ఎంఎల్‌డీ మురుగు నీటిని శుద్ధి చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కమిషనర్‌తో పాటు సీఎంహెచ్‌వో రాజేశ్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, స్మార్ట్‌సిటి ప్రతినిధి ఆనంద్ వోలేటి ఉన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఏర్పాటు

వనమాలకనపర్తిలో పాల్గొన్న నాయకులు

ఐనవోలు, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు మండల ఇన్‌చార్జి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వనమాలకనపర్తి, కొండపర్తి, నర్సింహులగూడెం, ముల్కలగూడెంలో గ్రామ పార్టీలను ఎన్నుకున్నారు. వనమాలకనపర్తి అధ్యక్షుడిగా సింగారపు చందర్, ప్రధాన కార్యదర్శిగా కరింగుల రాజు, యూత్ అధ్యక్షుడిగా వల్లెపు రాజు, కొండపర్తి గ్రామ అధ్యక్షుడిగా కంజర్ల సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి గద్దల ప్రభాకర్, యూత్ అధ్యక్షుడిగా కట్కూరి సునీల్, నర్సింహులగూడెం అధ్యక్షుడిగా కట్కూరి బాబు, ప్రధాన కార్యదర్శిగా శాతాల రాజు, యూత్ అధ్యక్షుడిగా కట్కూరి రమేశ్, ముల్కలగూడెం అధ్యక్షుడిగా జక్కుల రాజు, ప్రధాన కార్యదర్శిగా కందుగుల సంతాజీ, యూత్ అధ్యక్షుడిగా రాగుల రంజిత్‌కుమార్ ఎన్నికయ్యారు. సమావేశాల్లో నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ మోహన్ పాల్గొన్నారు.

'గులాబీ జెండాను వీడం'

మాట్లాడుతున్న నాయకులు

రాయపర్తి, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ సర్కారు రాష్ట్రాన్ని పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసిందని, తాము గులాబీ జెండాను వీడే ప్రసక్తే లేదని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మరువబోమని పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కేసీఆర్ సర్కార్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదన్నారు. తాము ప్రతిపక్షంలో ఉండి ప్రజాసమస్యలపై నిత్యం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

'నిధుల దుర్వినియోగం కోసమే ఆలయాల విలీనం'

మడికొండ, ఏప్రిల్ 12 : మెట్టు రామలింగేశ్వర క్షేత్రంలోని రామాలయం, శివాలయాలను విలీనం చేసేందుకు దేవాదాయ శాఖ ప్రయత్నాలు చేస్తున్నదని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహా నగర కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయం పేరుపై ఉన్న నిధులను దుర్వినియోగం చేసేందుకే ఎండోమెంట్ ఈ చర్యలకు దిగుతున్నదని ఆరోపించారు.

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

నర్సంపేటరూరల్/నర్సంపేట/ఐనవోలు/నడికూడ/దామెర/ధర్మసాగర్, ఏప్రిల్ 12 : హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఆ శాఖ అధికారులు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. నర్సంపేట మండలంలో మహేశ్వరం సబ్‌స్టేషన్‌లో మరమ్మతు నేపథ్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మహేశ్వరం, లక్నేపల్లి, రామవరం, రంగంపల్లి, మగ్దినర్సయ్యపల్లి, ముగ్దుంపురం, రాజుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే, నర్సంపేటలో ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు, ఐనవోలు మండలం కొండపర్తి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని వనమాలకనపర్తి ఫీడర్, కొండపర్తిలో వ్యవసాయ బావులకు సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. నడికూడ మండలంలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, దామెర మండలంలోని దామెర, వెంకటాపురం, సింగరాజుపల్లి, ల్యాదెళ్ల, దమ్మన్నపేట, ఒగ్లాపురం, ముస్త్యాలపల్లి, తక్కళ్లపహాడ్ గ్రామాల్లో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్, శాయిపేట సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

'ఎస్సీ వర్గీకరణ చేయొద్దు'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : రాజ్యాంగానికి విరుద్ధంగా, సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ చేయొద్దని తెలంగాణ మాల పోరాట సమితి(టీఎంపీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని సంఘం కార్యాలయంలో అంకేశ్వరపు రమేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును 9వ సారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుండాల సునీల్ చంద్ర శ్రీరాముల పైడి, ఆర్ల శంకర్, వేల్పుల యాకూబ్ పాల్గొన్నారు.

గీత కార్మికుడి మృతి

భీమదేవరపల్లి, ఏప్రిల్ 12 : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు కాసగోని బాలాజీ(62) మృతిచెందిన ఘటన మండలంలోని కొత్తపల్లి బీసీ కాలనీలో శుక్రవారం జరిగింది. తాటిచెట్టు ఎక్కిన బాలాజీ కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స కోసం 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆటో ఢీకొని మహిళ ..

సుబేదారి : సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ రోడ్డులో శుక్రవారం ఆటో ఢీకొన్న ఘటనలో మహిళ మృతి చెందింది. హనుమకొండ రాంనగర్‌కు చెందిన చాపర్తి సాంబలక్ష్మి(56) హౌసింగ్ బోర్డు ఇళ్లల్లో పనిచేసి కాలినడకన ఇంటికి వెళ్తున్న క్రమంలో వెనుకాల నుంచి ఆటో ఢీకొట్టింది. ఘటనలో సాంబలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 12: తల్లిదండ్రులు మందలించారని చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. ఉర్సుకు చెందిన మచ్చ రాజు(20) ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నాడు. ఇంకా ఎంతకాలం పని చేయకుండా ఖాళీగా ఉంటావని తల్లిదండ్రులు మందలించారు. దీంతో గురువారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రాజు తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఉర్సు శివారులోని చెరువులో మృతదేహం కనిపించడంతో వెలికితీశారు. రాజుగా గుర్తించి శవాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు.

మహిళను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

సుబేదారి, ఏప్రిల్ 12 : హనుమకొండ బస్‌స్టేషన్‌లో మహిళను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన కావటి రాజక్క హనుమకొండలో చేపలు విక్రయించి, ఇంటికి వెళ్లడానికి శుక్రవారం హనుమకొండ బస్‌స్టేషన్‌కు వస్తున్నది. ఈ క్రమంలో బస్‌స్టేషన్‌లోకి వస్తున్న సిరిసిల్ల డిపో బస్సు ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే డ్యూటీలో ఉన్న పోలీసులు గమనించి బాధితురాలిని వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

నర్సంపేట, ఏప్రిల్ 12: నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. గురిజాలకు చెందిన మంచిక సమ్మయ్య శుక్రవారం ఆటోలో నర్సంపేటకు వస్తున్నాడు. ఈ క్రమంలో ఆటోను కారు ఢీకొట్టింది. దీంతో సమ్మయ్య తీవ్రంగా గాయపడ్డాడు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో నర్సంపేటలో ప్రథమ చికిత్స చేసి వరంగల్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

మాందారిపేటలో మామిడి తోట దహనం

కాలిన చెట్లను చూపుతున్న బాధితుడు ఐలయ్య

శాయంపేట, ఏప్రిల్ 12 : మండలంలోని మాందారిపేట శివారులో పరకాల రహదారి పక్కనున్న రేణుకుంట్ల ఐలయ్యకు చెందిన మామిడి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పుపెట్టారు. ఏడేళ్ల క్రితం తనకున్న భూమిలో ఐలయ్య మామిడి, జామ తోటలు పెట్టినట్లు తెలిపాడు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 20 మామిడి, 30 జామ చెట్లు కాలిపోయిట్లు చెప్పాడు. అలాగే తోటలోని ప్లాస్టిక్ పైపులు, కరెంటు తీగలు కాలిపోయాయని, అలాగే రేణుకుంట్ల భరత్‌కు చెందిన 20 మామిడి చెట్లు కాలిపోయినట్లు చెప్పాడు. న్యాయం చేయాలని ఐలయ్య పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి, ఏప్రిల్ 12: వడ్లకొండలోని రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నిర్మిస్తున్న సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. కరిమిళ్ల ప్రసాద్‌రావు-ధనలక్ష్మి దంపతులు తమవంతు సాయం శుక్రవారం రూ. 1,00,116 అందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

పర్వతగిరి : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సంధ్యారాణి

పర్వతగిరి/రాయపర్తి/హసన్‌పర్తి, ఏప్రిల్ 12: మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించారు. రైతులు, కూలీలు, కమిటీ సభ్యులు, సిబ్బందితో మాట్లాడి సూచనలు చేశారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండాలన్నారు. నిర్వాహకులు ధాన్యానికి వెంటనే కాంటాలు పెట్టి, రవాణా చేసి, ట్యా బ్‌లో నమోదు చేసి రైతులకు త్వరగా డబ్బులు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యాదేవి, డీఎంవో సంధ్యారాణి, డీసీఎస్‌వో శివప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటస్వామి, డీపీఎం భవాని, ఏపీఎం సుధాకర్, తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు బాల్లె కాంతయ్య, సుధాకర్, వీవోఏలు రజిత, జ్యోతి, రమేశ్, కరుణ పాల్గొన్నారు. అలాగే, అదనపు కలెక్టర్ రా యపర్తిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఐకేపీ-మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, రైతు వేదిక ఆవరణలో రాయపర్తి పీఏసీఎస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అనంతరం పెర్కవేడులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆమె వెంట డీసీవో సంజీవరెడ్డి, డీఎం సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ చంద్రమోహన్, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి ఉన్నారు. హసన్‌పర్తి మండలంలోని పెగడపల్లి, వంగపహాడ్, బైరాన్‌నల్లి, సూదన్‌పల్లి, ముచ్చర్ల, పెంబర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ చల్లా ప్రసాద్ పరిశీలించారు. పెగడపల్లిలోని రేషన్ షాపును సందర్శించారు.

మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న ఫణి సేవా దళ్ ప్రతినిధులు

కుట్టుమిషన్ల పంపిణీ

వరంగల్, ఏప్రిల్ 12 : ఫణి సేవా దళ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. శుక్రవారం సేవా దళ్ అధ్యక్షుడు బొడ్డు రవీంద్రనాథ్, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు మధు ఆరుగురు మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. కార్యక్రమంలో పబ్బతి సత్యనారాయణ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

శాయంపేట, ఏప్రిల్ 12 : హత్యాయత్నం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్ శుక్రవారం తెలిపారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రవికి అదే గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ రూ.1500 బాకీ ఉన్నాడు. ఈ నెల 8న రవి దేవేందర్‌తో గొడవ పడి డబ్బులు ఇవ్వకుంటే చంపుతానంటూ బెదిరించాడు. అదే రోజు రాత్రి దేవేందర్ కిరాణా షాపునకు వెళ్తుండగా, రవి కత్తితో దాడి చేయడంతో దేవేందర్‌కు గాయాలయ్యాయి. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రవిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కమలాపూర్‌లో పేకాటరాయుళ్లు..

కమలాపూర్ : మండలంలోని భీంపల్లి గ్రామంలో పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. గ్రామ శివారులో పేకాడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి ఆరుగురిని పట్టుకుని వారి నుంచి రూ.10,330 నగదు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆరుగురిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు చెప్పారు.

కార్మికురాలిని దూషించిన మహిళ..

పరకాల : విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికురాలిని దూషించిన మహిళను అరెస్టు చేసినట్లు ఏసీపీ కిశోర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 10న చుక్క కమల పట్టణంలోని 20వ వార్డులో పారిశుధ్య పనులు చేస్తున్నది. ఈ క్రమంలో దాహం వేయగా మంచినీళ్లు ఇవ్వాలని పల్లెబోయిన శశిని కోరగా సదరు మహిళ కార్మికురాలిని కులం పేరుతో దూషించింది. కమల పోలీసులకు ఫిర్యాదు చేయగా శశిని అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడిపై కేసు నమోదు

ఖిలా వరంగల్, ఏప్రిల్ 12: భూకబ్జాకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుడిపై శుక్రవారం రాత్రి మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు, బాధితుడు తెలిపిన కథనం ప్రకారం.. చింతల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లం రవి భూకబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడని ఇక్బాల్ మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం ఇచ్చాడు. సొంత పార్టీ నాయకులే కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, పోలీసులు, జీడబ్ల్యూఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చాడు. కబ్జాపై విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు రవిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం

మడికొండ, ఏప్రిల్ 12 : మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో శుక్రవారం బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ బూత్‌స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం నిర్వహించారు. ఇందులో బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్, లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, గుండె విజయ రామారావు, మార్తినేని ధర్మారావు, గరికపాటి మోహన్‌రావు, మురళీధర్‌గౌడ్, చాడ సురేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, గంటా రవికుమార్, దశమంతరెడ్డి, నిషధర్‌రెడ్డి పాల్గొని పార్టీ గెలుపునకు చేపట్టాల్సిన చర్యలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

అప్పల్‌రావుపేటలో చోరీ

నెక్కొండ, ఏప్రిల్ 12: అప్పల్‌రావుపేటలో ఓ ఇంట్లో ఆరు తులాల బంగారు ఆభరణాలు, రూ. 60,200 నగదు చోరీకి గురైనట్లు ఎస్సై మహేందర్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఇంటిని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ చంద్రమోహన్ పరిశీలించారు. గ్రామానికి చెందిన తిప్పని ప్రమీల ఈ నెల 11న ఉపాధి పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. ఇంటికి తిరిగి వచ్చిన ప్రమీల దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించింది. వారు వచ్చి ఇంటిని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నర్సంపేటలో కుక్కల పట్టివేత

నర్సంపేట, ఏప్రిల్ 12: నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో నివారణ చర్యలు చేపట్టారు. కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో కొంతకాలంగా కుక్కలు రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో మున్సిపాలిటీ అధికారులు కుక్కల నివారణ చర్యలు చేపట్టారు.

విశ్వేశ్వరయ్యకు నివాళి

హసన్‌పర్తి, ఏప్రిల్ 12: భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతిని శుక్రవారం చింతగట్టు క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీధర్, రాజేశ్, సుమన్, సతీశ్ పాల్గొన్నారు.

రేపు ఉచిత ధ్యాన శిక్షణ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 12 : పద్మాక్షి రోడ్డులోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పిరమిడ్ ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఉచిత ధ్యానశిక్షణ ఇవ్వనున్నట్లు ఆలయ కార్యదర్శి రామ్మూర్తి తెలిపారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఉపాధ్యక్షులు రవీందర్, కృష్ణ, పీఆర్వో శ్రీకాంత్, అంజలి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియ చేయునది! నా క్లయింటు మహమ్మద్ అక్రమ్ హుస్సేన్, తండ్రి: అక్తర్ హుస్సేన్, R/o. H.No. 6-2-61, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా. దివి: 06-03-2024 రోజున భీమారం నుండి KUC Cross రోడ్ Auto లో వెల్లుచుండగా నా క్లయింటుకు సంబంధించిన Original విక్రయ దస్తావేజు నెం. 5743/2009, Dt. 24-11-2009 (లింక్ దస్తావేజు) పోయినది. ఇట్టి విషయమై స్థానిక SHO- KUC పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనైనది. కావున ఎవరికైన సదరు నిజ దస్తావేజు (Link) దొరికినచో నాకు గానీ, నా క్లయింటుకు గానీ అందచేయగలరని తెలియపరచనైనది.

తేది: 12-4-2024,
Sd./- M.A. VIVEKANAND,
ADVOCATE, H.No. 11-6-181/1,
Christian Colony, Warangal.
Cell: 9866455647.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/ హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా''
తేది:23 ఏప్రిల్ 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర. సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	వరంగల్	XXXXXXXXXXX7634	సంగ వేణు	520260	28-ఫిబ్రవరి-24	138.7	129
2	భూపాలపల్లి C0890టిజి	XXXXXXXXXXX7151	కొంగ వినయ్‌కుమార్	109309	28-ఫిబ్రవరి-24	29.7	27.3

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఆదిత్య శ్రీ రియల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-00

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311823

కావలెను

★కంప్యూటర్ ఆపరేటర్ Tally అనుభవం కలిగిన వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. మహతి ఎంటర్‌ప్రైజెస్, హన్మకొండ. సెల్: 9866809881. NTW-00

FINANCIAL SERVICES



★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311979

CHANGE OF NAME

★I, PINGILI JAGAN NMOHAN REDDY R/o.2-7-56/B2, Suchi Residency, Excise Cly, Subedari, Hanamkonda, Warangal Urban, TS-506001, Changed My Name As Pingili Jaganmohan Reddy S/o. PINGILI VENKAT REDDY NT-311983

★I, Pingili Praveen Kumar Reddy R/o. 2-7-56/B2, Suchi Residency, Excise Cly, Subedari, Hanamkonda, Warangal Urban, TS-506001 Changed My Name As Pingili Praveen Reddy S/o.Pingili Jaganmohan Reddy. NT-311983

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565